విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
13-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 163

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

- ఉద్యమకారులకు అన్యాయం జరిగింది
- ఊహించిన దానికి భిన్నంగా నిర్ణయాలు
- అందుకే మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోంది
- కోదండరామ్ లాంటి వారు ఆలోచన చేయాలి
- తన పక్కన పైరవీకారులు లేరన్న కవిత

2లో



## ఎవరికి ఎన్ని స్థానాలు?

ఫలితాలపై అభ్యర్థులలో ఉత్కంఠ


ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు

ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు

నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ

ఉదయం 8 గంటల నుంచి జరగనున్న లెక్కింపు



## క్యాంపు రాజకీయాలు షురూ

(ప్రభాత సూర్య, తెలంగాణ బ్యూరో)

తెలంగాణలో మునిసిపల్ ఎన్నికలు కొత్త మలుపు తీసుకున్నాయి. ఎన్నికల ఫలితాలు కూడా రాకముందే క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయి. శుక్రవారం కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు గురువారమే తమ అభ్యర్థులను రహస్య ప్రాంతాలకు తరలించాయి. కార్పొరేషన్ల మేయర్లు, మునిసిపాలిటీల చైర్మన్ల ఎన్నికల్లో అభ్యర్థులు గోడ దూకకుండా ముందుగానే జాగ్రత్తలు తీసకున్నాయి.

ఫలితాలు రాకముందే రహస్య ప్రాంతాలకు తరలింపు

మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు తరలించిన బీజేపీ

బీఆర్ఎస్ అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లకుండా

ఏజెంట్లను మాత్రమే పంపనున్న గులాబీ పార్టీ అధిష్ఠానం

మునిసిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీదే హవా ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ సర్వేల్లో వెల్లడైనా.. అవకాశం ఉన్న చోట మునిసిపాలిటీలను, కార్పొరేషన్లను దక్కించుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ భావిస్తున్నాయి. దీంతో ఎన్నికలు పోటాపోటీగా జరిగిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మూడు ప్రధాన పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. మెజారిటీ సంఖ్యలో డివిజన్లు, వార్డులను గెటుచుకునే అవకాశం



జాహ్నవి కుటుంబానికి
## రూ.262 కోట్ల నష్టపరిహారం

పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొని యువతి మృతి

రెండేళ్ల తరవాత జాహ్నవి కుటుంబానికి భారీ పరిహారం

2లో

## శివరాత్రికి ప్రత్యేక బస్సులు

ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు

2,243 స్పెషల్ బస్సులు నడపనున్నటీజీఎస్ఆర్టీసీ

ప్రయాణికుల నుంచి 50 శాతం అదనపు చార్జీలు వసూలు

మహిళలకు స్పెషల్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

రాబోయే పదిన్నరేళ్ల పాటు
## నేనే సీఎం

2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు

అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా

నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు

కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి

నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు

దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి

2లో



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. దిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్?లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్?గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు.

కార్పొరేషన్‌లలో ఎగిరేది
## గులాబీ జెండానే

పార్టీకి వెన్నుముక కార్యకర్తలే

పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా చేసినా అక్కడ ఎగిరేది ఖచ్చితంగా

2లో

## ప్రభుత్వ కొత్త ఆరోగ్య పథకం

అపరిమిత వైద్య సేవలు అందేలా పథకం

ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో సీఎస్ వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** రాష్ట్రంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని పది రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఉద్యోగులు తమ మూల వేతనంలో ఒకటిన్నర శాతం చందా ఇస్తే అంతే మొత్తంలో ప్రభుత్వం వాటాగా ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

- ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయి
- ఆ ట్రేడ్ డీల్ వల్ల దేశ రైతులు నష్టపోతారు
- రైతుల రక్తాన్ని ట్రంప్‌నకు మోదీ అమ్మేశారు
- నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్‌- అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు

2లో



## రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా

కొత్తగా 114 విమానాల కొనుగోలుకు సన్నద్ధం

## బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు

# కార్పొరేషన్‌లలో ఎగిరేది గులాబీ జెండానే




గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పార్టీవీడిపోయినా పార్టీకి వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ హామీలతోవైకుంఠం చూపింది...**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు .ఎమ్మెల్యే లేదని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ

# క్యాంపు రాజకీయాలు షురూ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నచోట్ల తమ అభ్యర్థులను కాపాడుకోవాలని ముందుగానే అప్రమత్తమయ్యాయి. ఎన్నికల ఫలితాల తరువాత గెలిచిన అభ్యర్థులు.. ప్రలోభాలకు లొంగి కండువా మార్చేయకుండా క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టాయి. ప్రత్యేకించి అధికార కాంగ్రెస్ కు ఎక్కువ స్థానాల్లో గట్టిపోటీ ఇచ్చిన బీఆర్ఎస్.. క్యాంపుల విషయంలో అందరి కన్నా ముందుంది. తమ పార్టీ అభ్యర్థులు ఇతర పార్టీల ఆకర్షణకు చిక్కకుండా ఎత్తులు వేస్తోంది. సూర్యాపేట లాంటి మునిసిపాలిటీలో అభ్యర్థులను ఇప్పటికే క్యాంప్ నకు తరలించారు. మరోవైపు పోలింగ్ తర్వాత వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం పోటాపోటీగా ఉన్న మునిసిపాలిటీలపై బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇలా పోటాపోటీగా ఉన్న మునిసిపాలిటీల్లో అభ్యర్థుల గెలుపుతో సంబంధం లేకుండా పోటీ చేసిన అభ్యర్థులందరినీ క్యాంప్ నకు తరలించాలని ప్లాన్ చేసింది.

**సూర్యాపేటలో ఊపందుకున్న క్యాంప్ రాజకీయాలు..**

సూర్యాపేట మున్సిపాలిటీకి సంబంధించిన బీఆర్ఎస్ అభ్యర్థులు అందరినీ క్యాంప్ నకు తరలించారు. మొత్తం 48 మందికిగాను బుధవారం రాత్రి 44 మందిని, గురువారం మరో నలుగురిని క్యాంపునకు తరలించారు. హైదరాబాద్ లోని ఒక రిసార్ట్ లో క్యాంప్ ఏర్పాట్లు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. గత పదేళ్లుగా సూర్యాపేట మున్సిపాలిటీపై బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఈసారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. సూర్యాపేట మున్సిపాలిటీలో విజయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తమ అభ్యర్థులు చేజారకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రంగంలోకి దిగారు. ముందస్తు జాగ్రత్తగా తమ పార్టీ అభ్యర్థులను రహస్య ప్రాంతానికి తరలించారని సమాచారం. శుక్రవారం కౌంటింగ్ పూర్తయినా.. చైర్మన్లు, మేయర్ల ఎన్నికలు ఈ నెల 16న జరగనున్నాయి. దీంతో అప్పటివరకు అభ్యర్థులను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటోంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ రెండు కార్పొరేషన్లు నిజామాబాద్, కరీంనగర్ ను కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. వీటితోపాటు మహబూబ్ నగర్, మంచిర్యాలలో మెరుగైన స్థానాలు దక్కించుకుని అతిపెద్ద పార్టీగా అవతరిస్తామని అంచనా వేస్తోంది. ఇక మునిసిపాలిటీల్లో 10 నుంచి 15 దాకా గెలుస్తామని భావిస్తున్నారు. 100కు పైగా మున్సిపాలిటీల్లో ఖాతా తెరుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల హంగ్ వస్తే కింగ్ మేకర్స్ అవుతామని అంచనాలు పెట్టుకున్నారు. దీంతో అభ్యర్థులను క్యాంప్ కి తరలించింది

# రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ఆర్ఎన్ఎ): త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. అదే విధంగా కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి లభించింది. వైభవ్ యాంటీ ట్యాంక్ మైన్స్, పీ-8ఐ విమానాల వంటి కీలక ఆయుధాలకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరికొన్ని రోజుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్న వేళ ఈ డీల్‌కు డీఏసీ అమోదం తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రఫేల్ విమానాలను భారత్‌లోనే తయారు చేసే విధంగా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విమానాల విడిభాగాల తయారీ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్‌తో భారత్ చర్చలు జరపనుంది. ఫ్రాన్స్‌తో ఈ ఒప్పందం కుదిరితే భారత వైమానిక దళంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 150కు చేరుకుంటుంది. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి.కాంబాట్ క్షిపణుల ద్వారా సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చని రక్షణశాఖ తెలిపింది. గగనతలంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించేందుకు ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన విభవ్ యాంటీ- ట్యాంక్ మైన్లు శత్రువుల యుద్ధ ట్యాంకర్‌లను సులభంగా అడ్డుకుంటాయని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ౧-72 ట్యాంకులు, ఆర్మోర్డ్ రికవరీ వెహికల్స్, ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికల్స్‌లను పూర్తిగా మరమ్మతు చేసి, వాటి జీవితకాలాన్ని పెంచుతామని రక్షణశాఖ తెలిపింది. సముద్ర జలాల్లో జలాంతర్గాములను పసిగట్టడంలో పీ-8ఐ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమైనదని రక్షణశాఖ స్పష్టం చేసింది. భారత నావిక దళానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించింది. నౌకాదళ అవసరాల కోసం 4 మెగావాట్ల సామర్థ్యం గల మెరైన్ గ్యాస్ టర్బైన్ ఆధారిత జనరేటర్లను స్వదేశీ పరిజ్ఞాతంతో తయారు చేయనున్నట్లు వెల్లడించింది. సముద్ర నిఘా సామర్థ్యాన్ని పెంచేందుకు డోర్నియర్ విమానాలకు ఎలక్ట్రో-ఆప్టికల్ లేదా ఇన్‌ఫ్రా-రెడ్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు రక్షణశాఖ తెలిపింది.రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గతేడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను ఇక్కడే తయారు చేస్తారు. ఇక్కడి నుంచి మొదటి ఫ్యూజ్‌లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని చెబుతున్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రో.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రో.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన ఆరేండ్ల తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టారని మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. 1995లో వరంగల్ డిక్లరేషన్ తో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆమె చెప్పారు. స్వరాష్ట్ర ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి వారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ తెలంగాణ గడ్డపై విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొక ఉద్యమం కొనసాగుతూనే వచ్చిందన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని, నిప్పుకణికలా మండుతున్న ఉద్యమాన్ని అగ్గిరాజేసిందని అన్నారు.

# ప్రభుత్వ కొత్త ఆరోగ్య పథకం

సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది.ఉద్యోగులు, పెన్షనర్లు, వారి డిపెండెంట్లకు నగదు రహిత అపరిమిత వైద్య సేవలు అందేలా కొత్త ఈహెచ్ఎస్ పథకం ఉంటుందని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. పోలీస్ శాఖకు ఆరోగ్య భద్రత, ఎక్సైజ్ శాఖ సహాయత పథకాలను కూడా ఈహెచ్?ఎస్?లో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. ఏటా ఉద్యోగులు, పెన్షనర్ల చందా రూ.528 కోట్లు కానుండగా ప్రభుత్వం రూ.528 కోట్ల రూపాయలు ఇవ్వనుంది. నూతన ఈహెచ్ఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి డిపెండెంట్లు 12 లక్షల 84వేల ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్?లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్ఎస్ వర్తింప చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చునని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఈహెచ్?ఎస్? వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామని తెలిపారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.ప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సేవలను ఉచితంగా అందించినప్పటికీ అవి నామమాత్రంగా ఉంటున్నాయి. ప్రైవేట్? హాస్పిటళ్లకు బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగుల కార్డులు ఆసుపత్రుల్లో సరిగా చెల్లుబాటు కావడం లేదు. మొదట బిల్లులు చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు అప్లై చేసుకున్నా బిల్లుల్లో సగం మొత్తం కూడా తిరిగి రావడం లేదు. నూతనంగా అమలు అయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటిన్నర శాతం డబ్బు భాగస్వామ్యంతో నూతన మార్గదర్శకాలు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు.రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం. నిన్న(బుధవారం) నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారిని అన్యాయం జరగనివ్వమని అన్నారు. రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్‌కు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి, అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు.విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్ ద్వారాలు తెరవడం దేశ ఆహార భద్రత, రైతుల జీవనోపాధిపై చేసిన ప్రత్యక్ష దాడిగా రాహుల్ అభివర్ణించారు. పత్తి, సోయాబీన్స్, జొన్నలు, పండ్ల రైతులు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారన్నారు. దేశంలోని 99.5 శాతం మంది పేద, సన్నకారు రైతులే ఉన్నారని వెల్లడించారు. వారు పండించే పంటలకు మద్దతు ధర ఉండదని, సబ్సిడీలు

# రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సిఎం

(మొదటి పేజీ తరువాయి)

2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్?ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్?రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్? పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్?ను కిషన్?రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్?ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్?ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్?ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్? ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్?కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్? కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

# కార్మిక, కర్షక వర్గంపై కేంద్ర బిజెపి ప్రభుత్వ దాడిని తిప్పి కొట్టండి

**మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ ను, వి.బి - జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే విరమించుకోవాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**




**భువనగిరి, ఫిబ్రవరి 12(ప్రభాత సూర్య):** మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను, వి.బి- జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే విరమించుకోవాలని, రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. కార్మిక, కర్షక వర్గంపై కేంద్ర బిజెపి ప్రభుత్వ దాడిని కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. గురువారం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీ సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి పట్టణంలోని భువనగిరి చౌరస్తా వరకు వందలాదిమంది కార్మికులు మోడీ విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి రెండు గంటలపాటు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ 1992 నుంచి సరళీకరణ, ప్రైవేటీకరణ, నూతన ఆర్థిక విధానాలు అమలైతున్నప్పటి నుండి అన్ని వర్గాలపైన రోజు రోజుకు భారాలు పెరుగుకుంటా వచ్చాయని అన్నారు. గత పది సంవత్సరాల మోడీ పాలనలో సంస్కరణలు వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అన్ని వర్గాలపై భారాలు మోపుతూ ప్రజల బతుకులను చిందర బందరు చేశారని విమర్శించారు. కార్పొరేట్ల ఒత్తిడితో కార్మిక వర్గానికి ప్రాథమిక హక్కులు లేకుండా చేసే 4 లేబర్ కోడ్స్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. దీనితో సంఘం పెట్టుకొనే హక్కు, సమ్మె చేసే హక్కు, బేరసారాలాడే ప్రాథమిక హక్కులు కూడా లేకుండా కార్మికులు కోల్పోతారని ఆవేదన వెలిబుచ్చారు. బ్రిటిష్ కాలంలో లాగే కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చడానికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని అన్నారు. భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేయడం, ఇన్సూరెన్స్, బ్యాకింగ్, పరిశ్రమల్లో సంస్కరణలు అమలు చేయడానికి దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి పది మంది బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికే కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది అన్నారు. ప్రభుత్వ రంగంలోని భారీ పరిశ్రమలు, గనులు, సముద్ర తీరాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నదని అన్నారు. భారతదేశం నేటికీ వ్యవసాయ దేశమని 60 శాతానికి పైగా ప్రజలు ఉపాధికి వ్యవసాయంపై ఆధారపడి అతి తక్కువ ఆదాయాలతో బతుకుతున్నారని తెలిపారు. ఇప్పకి రైతాంగానికి గిట్టుబాటు ధర లేదని ఈ పరిస్థితులలో విద్యుత్ సవరణ బిల్లుతెచ్చి సబ్సిడీలను తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా లభించిన హక్కుకు రక్షణ లేకుండా చేసి కొత్తగా వి.బి- జి రామ్ జి చట్టం తెచ్చారని విమర్శించారు. ఈ చట్టంలో 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం చేయడమంటే క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయాలని కుట్ర బీజేపీ చేస్తుందని విమర్శించారు. భారతదేశంలో కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని బానిసలుగా మార్చి జలగల్లా రక్తాన్ని పీల్చడానికే ట్రంప్ టారిఫ్‌లు వచ్చాయని అన్నారు. భారత దేశాన్ని బలహీనం చేసి సార్వభౌమత్వాన్ని దెబ్బ తీస్తున్నదని మన దేశం క్రూడాయిల్ ఎక్కడ కొనాలో అమెరికాయే ఆదేశిస్తున్నదని విమర్శించారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల అమెరికా కార్పొరేట్ వ్యవసాయానికి బార్లు తెరిచి వారి యొక్క పంటలు, పాలు, పత్తి, సోయాబీన్, ఆయిల్ ఎక్కువగా మన దేశంలో అమ్ముకోవడానికి అవకాశం ఇస్తే మన రైతాంగం దివాలాదీసి మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎదురవుతాయని అన్నారు. ఇలాంటి మోడీ మోదనాష్టపు విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల శ్రామిక ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి పాల్గొని మాట్లాడగా రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ బాబు, ఉపేందర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు జంగమ్మ, వసంత, శ్రీ సాయి మెటల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ముత్తమ్మ, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకురాలు భూలక్ష్మి, లక్ష్మి, మద్దతుగా పాల్గొన్న సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, మండల నాయకులు కోట అశోక్, కోట రమేష్, కోట భూపాల్ రెడ్డి, సలీం, రుక్మిణి, వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.





## మునిసిపల్ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన ఎస్పీ పవర్

### ఓట్ల కౌంటింగ్ సెంటర్‌లో మాక్ కౌంటింగ్ రిహార్సల్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 12:-( ప్రభాత సూర్య):** 2వ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు -- 2026కు సంబంధించి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికలలో పోలైన ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఈ నెల 13న అవంతిపురంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించబడుతున్నందున గురువారం మాక్ కౌంటింగ్ రిహార్సల్ నిర్వహించారు. ఇందులో మాస్టర్ ట్రైనర్లు బాలునాయక్, జి. కోటయ్యలు కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై వివరంగా అవగాహన కల్పించారు. ఇందులో పోస్టల్ బ్యాలెట్ కవర్లను వార్డు వారీగా వర్గీకరించడం, పోస్టల్ బ్యాలెట్ల వివరమైన లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ టేబుళ్లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు, ప్రారంభ కౌంటింగ్ కేటాయింపు, అంగీకారాలు (I, 2,3) వివరణాత్మక కౌంటింగ్ షీట్ల తయారీ, సర్టిఫికేట్ 1,2 జారీ వంటి సూచనలు ఇవ్వబడ్డాయి. డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు ఎస్పీ రమేష్ మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, రూరల్, ఒన్, టూ టౌన్ సిఐలు పిఎన్డి.ప్రసాద్, నాగభూషణరావు, సోమనర్సయ్య, పోలీసులు, అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఎంసిపిఐయు, ఎఐకెఎఫ్, ఎఐకెఎస్ బైక్ ర్యాలీ, నిరసన

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 12:-( ప్రభాత సూర్య) :** కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా నల్లగొండ జిల్లా ఎఐకెఎఫ్, ఎఐకెఎస్, సీపీఐ, ఎంసీపీఐయు ఆధ్వర్యంలో గురువారం యాద్గార్ పల్లి గ్రామం నుండి మిర్యాలగూడ పట్టణం వరకు బైక్ ర్యాలీ, నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎ ఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఎఐకెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు బిల్లా కనకయ్య ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, సీపీఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, ఎఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, సాలె జగన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక దర్శక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని



ప్రజలంతా ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది ప్రజానీకం సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కార్మికులు గ్రామీణ వ్యవసాయ కార్మికులు, రైతులు, చేతివృత్తుల కార్మికులు పాల్గొంటున్నారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్న 4 లేబర్ కోడ్లు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సమరశీల పోరాటాల తోనే కార్మికుల హక్కులు సాధించగలమని చరిత్ర నిరూపించిన సత్యమన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కార్మికులను యజమాన్యాలకు కట్టుబానిసలుగా పడి ఉండేలా చట్టాలను సవరించిందన్నారు గతంలో ఎన్నో పోరాటాల త్యాగాలతో కార్మికులు సాధించుకున్న అనేక చట్టాలకు పాతరేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ల పేరుతోటి యజమానుల బొక్కసాలు నింపేందుకు శాసనాలు చేసిందని ప్రధాని మోడీ కార్పొరేట్ల సేవకుడడే తప్ప కార్మికుల పక్షపాతి కాదన్నారు ఈ లేబర్ కోడ్ అమల్లోకి రావడం వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు దేశవ్యాప్తంగా ప్రజానీకం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గువ్వల మట్టయ్య, శమీమ్, ప్రమీల, ఎంసీపీఐయు నాయకులు కమలమ్మ కిరణ్ జ్యోతి, లక్కి పాల్గొన్నారు



### ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన- మునుగోడు సర్పంచ్

**మునుగోడు, ఫిబ్రవరి 12(ప్రభాత సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను హైదరాబాద్ లోని తన నివాసంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు సాధారణంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు..మునుగోడు గ్రామ పంచాయతీ అబివృద్ధి గూర్చి చర్చించారు..



### రుద్రవరం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం




**మిర్యాలగూడ , ఫిబ్రవరి 12:-( ప్రభాత సూర్య):** పశు సంవర్ధక శాఖ పశు గగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం రుద్రవరం గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ షేక్ బాను ప్రారంభించారు. తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్ శిభిరంలో పశుపోషకులకు పాడి గేదెలు ఆవులలో సంభవించే గర్భకోశ సంబంధ వ్యాధులు వాటి నివారణ చర్యలను గురించి అవగాహన కల్పించారు. దామరచర్ల పశువైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్ గారు లాభదాయక పశు యాజమాన్య పద్ధతులను వివరించారు. శిభిరం లో 63 పశువులకు చూడి పరీక్షలు , వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిమట జ్యోతి నాగయ్య, మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్, దామరచర్ల మండలం డాక్టర్ సందీప్ కుమార్, తుంగపాడు పశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఎలు నాగేందర్, శ్రీకాంత్, సహాయకుడు నరసయ్య, సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు విజేందర్, ప్రభాకర్, సందీప్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

## దేశ సంపద పెట్టుబడిదారులకు అప్పజెప్పేయత్నం చేస్తున్న మోడి

**సిఐటియు జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 12:- (ప్రభాత సూర్య) :** కేంద్రంలోనున్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన ఆధాని, అంబానీలకు అప్పజెప్పనున్నట్లు సిఐటియు జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోయాయన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల ఉద్దేశించి అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని చేసే విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాల అమలు చేస్తుందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి కొట్టాలన్నారు. అదేవిధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని దుర్మార్గ చర్యని దీన్ని వెనక్కి కొట్టాలని అధి కేవలం పోరాటాల వల్లే సాధ్యమవుతుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నల్ల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని సహించరానిదని అన్నారు. సంపదకు మూలమైన కార్మికులు రైతుల పొట్టగొట్టే విదానాలను ఆవలంబిస్తున్నారన్నారు. కార్యక్రమాలు సిఐటియు నాయకులు గౌతమ్రెడ్డి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మంగారెడ్డి రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్ బ ధ్య నాయక్ ఎల్ఐసి నాయకులు బాలస్వామి రవీందర్లు పాల్గొన్నారు

# ఆలేరు సమ్మెలో పాల్గొన్న కార్మికులు,రైతు.కూలీలు

## సమ్మె విజయవంతం.....ఆర్.జనార్ధన్,ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు..





**ఆలేరు ఫిబ్రవరి 12 ప్రభాత సూర్య :** కార్మిక వర్గాన్ని యాజమాన్యాల ముందు కట్టు బానిసలుగా చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోకుంటే బీ జే పీ పతనం తప్పదని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోదీ బీ జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం కు అనుకూలంగా,దేశ ప్రజలను,రైతులను దివాలా తీయించే వాణిజ్య ఒప్పందం,ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును ఉపసంహరిం చుకోవాలని, విత్తన, విద్యుత్ సవరణ, వి బి జీ రామ్ జీ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని బీ జే పీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యు, ఏ ఐ టి యు సీ, ఎస్ కే ఎం ల ఆధ్వర్యంలో ఆలేరు లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం జరిగింది. ఆలేరు సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం వ్యవసాయ మార్కెట్ వరకు పెద్ద ఎత్తున బైక్ లతో ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,పోరాట చరిత్ర,త్యాగాల ఘన చరిత్ర కలిగిన కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను హరించివేయాలని చూస్తే బీ జే పీ ప్రజల నుండి తీవ్ర ప్రఘటనను చవిచూడాల్సి వస్తుందని అన్నారు. ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,తెలంగాణ రైతు.కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంలో భాగమే మోడీ తీసుకువచ్చిన వి.బి. జీ రామ్ జీ చట్టమని తేల్చి చెప్పారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవిస్తుంటే,వారికి పనిలేకుండా చేసి వారిని తిరిగి వలసలకు,ఆత్మహత్యలకు పాల్పడడానికి బీ జే పీ ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు. ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఏ ఐ టి యు సీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ లు మాట్లాడుతూ ప్రజలు,రైతులు,కార్మికుల కనీస స్వేచ్ఛను,హక్కులను, సౌకర్యాలను హరించి వేయాలని చూస్తే విరోచితంగా ప్రజలు బీ జే పీ విధానాలపై తిరగబడక తప్పదని స్పష్టం చేశారు.సభకు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు, ఏ ఐ టి యు సీ, ఏ ఐ కే ఎం ఎస్,రైతు.కూలీ సంఘం ల నుండి ఇక్కిరి సహదేవ్,మామిడాల బాల మల్లేష్,కళ్లేపు చంద్ర య్య, తమ్మడి అంజయ్య, తమ్మడి రమేష్, యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, గుజ్జ పాండు,నమిలే అంజి బాబు,మాటూరు జానమ్మ, పల్లె శ్రీను,దార ఓదయ్య, గిరబోయిన స్వామి, గిరబోయిన గణేష్, కొరుటూరి శ్రీను, కుర్రి మార్కండేయ,టీ మాధవి, కొమ్మిడి గోపాల్ రెడ్డి,చింతకింది సత్యనారాయణ, కడకంచి సత్తయ్య, ధార యాదగిరి, ఇరుగదిండ్ల వెంకటేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి, కల్లెపు నర్సింహులు పాల్గొన్నారు.



## గులాబీ పువ్వులతో సైబరాబాద్ పోలీసుల వినూత్న ప్రచారం




**మాదాపూర్ ప్రభాత సూర్య :** 24వ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ స్థాపన దినోత్సవం సందర్భంగా మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ కె చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిష్పక్షపాతత్వం, ప్రజల విశ్వాసమే పోలీస్ బలమని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ టవర్స్ సమీపంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటించిన వారికి గులాబీ పువ్వులు, చాక్లెట్లు అందజేసి అభినందించగా, హెల్మెట్ లేదా సీటుబెల్ట్ ధరించని వారు “ఐ ఫాలో ట్రాఫిక్ రూల్స్” బ్యానర్‌పై సంతకం చేసి లాలీపాప్, గులాబీ పువ్వులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాములు, రాంబాబు, టీవీ రావు, పీసీలు నర్సింహా, ప్రశాంత్, హెచ్‌జీ శ్రీధర్ పాల్గొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సేవలు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్‌వో ఏ శ్రీధర్ కుమార్ తెలిపారు.


## ఆవిర్భావ దినోత్సవం: రోడ్డు భద్రతపై మియాపూర్ పోలీసుల అవగాహన.....



**మియాపూర్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్‌లు ధరించిన వాహనదారులు, సరైన యూనిఫాం వేసుకున్న ఆటో రిక్షా డ్రైవర్లు, సీటు బెల్టులు ఉపయోగించిన కారు డ్రైవర్లను పోలీసులు అభినందించి ప్రోత్సహించగా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నిర్దేశిత క్రాసింగ్‌లను వినియోగించిన పాదచారులను కూడా గుర్తించి ప్రశంసించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల భాగంగా బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించే పౌరులను ప్రోత్సహించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు పేర్కొన్నారు. మియాపూర్ ట్రాఫిక్ ఎసిపి, మియాపూర్ ఎల్‌అండ్‌ఓ ఎస్‌హెచ్‌ఓతో పాటు ఇతర పోలీసు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ తొలి కమిషనర్ సృజన ను మర్యాద పూర్వకంగా కలిసిన పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కృష్ణ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన పీ ఏ సీ చైర్మేన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ... ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు ఆమె తెలిపారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకి దీటుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### విద్య వైద్యం ఉపాధి కల్పించడమే మా లక్ష్యం

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్



**గట్టుప్పల్ ఫిబ్రవరి 12( ప్రభాత సూర్య):** ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ తన స్వగ్రామమైన గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులతో సమావేశమై పాఠశాల సమగ్ర అభివృద్ధికై హామీ ఇచ్చారు ,పాఠశాల కు అవసరమైన స్టేజ్ నిర్మాణం, క్రికెట్,కోకో క్రీడా సామగ్రి,కిట్లు, స్పోర్ట్స్ డ్రెస్సులు,షూస్,శుద్ధి చేసిన తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్,శుభ్రత కోసం టాయిలెట్స్, అందమైన గార్డెన్‌తో పాటు పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమకూర్చి తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు,ఈ విదంగా ఈ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతు సమాజంలో సామాన్యుడికి అత్యంత అవసరమైన విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికీ దక్కాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి వారి కలలని నిజం చేస్తున్నామన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయడం వంటి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలపై ఖర్చు భారం పడకుండా,ఉచిత మందులు పంపిణి చేయడం, ఆపరేషన్లకు ఆర్థిక సాయం చేస్తున్నా మన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ ఏ పేదవాడు కష్టాల్లో ఉన్నాడని తెలిసినా స్వయంగా వారి దగ్గరకు వెళ్లి అండగా నిలిచి చేయూతనిస్తున్నామని తెలిపారు.మహిళలు, యువకులు స్వయం ఉపాధి పొందేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించడమే కాకుండా,చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి పెట్టుబడి సాయం అందిస్తున్నామని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత ఇతరులపై ఆధారపడకుండా, తమ సొంత కాళ్లపై నిలబడేలా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమన్నారు.మీ ఊరిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని, ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల తరపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నా శక్తి మేరకు సమస్యలను పరిష్కరిస్తా లేని పక్షంలో ప్రభుత్వం నుండి సాధించుకునే వరకు పోరాడుదామని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, కొత్త ఆలోచనలు యువతలో ఎక్కువగా ఉంటాయని సమాజం కోసం యువత ముందుండాలన్నారు.





## సైబరాబాద్ మున్సిపల్ తొలి కమిషనర్ సృజన ను మర్యాద పూర్వకంగా కలిసిన పిఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పిఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కృష్ణ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన పీ ఏ సీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు ఆమె తెలిపారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం....

మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ లాబ్స్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకోగా, దుర్గం చెరువు పక్కన రోడ్డు వద్ద నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిపోయిన స్థితిలో యువకుడి మృతదేహం గుర్తించారు. మృతుని వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. పింక్ రంగు టీ–షర్టు, బ్లాక్ జీన్స్ ప్యాంటు, విశాల్ కంపెనీ బ్లూ కలర్ అండర్వేర్ ధరించి ఉన్నట్టు గుర్తించారు. చేతులు––కాళ్ల వేళ్ల చర్మం కుళ్లిపోయి ఉండటం గమనించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతుడి గురించి ఏవైనా వివరాలు తెలిసినవారు మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712663109, ఎస్‌హెచ్‌ఓ శ్రీ డి. కృష్ణ మోహన్ (8712663100) లేదా ఎస్సై సిహెచ్ సంతోష్ కుమార్ (8712554121)లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



# మూసీలో పోసేబదులు..
# ఉద్యమకారులకు ఇవ్వండి

## ఉద్యమకారుల హక్కుల సాధనకు ఎవరితోనైనా కలుస్తాం

**ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఖమ్మం ఉద్యమకారులు**

**తొలి మలి దశ ఉద్యమకారుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో గాంధీ టోపీలు ఫ్ల కార్డులతో ఆర్టిసి కళ్యాణ మండపం వద్ద ర్యాలీ**





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** భౌగోళిక తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఉద్యమకారులను విమర్శించి తెలంగాణ డబ్బంతా మూసీలో సీఎం రేవంత్ రెడ్డి పోస్తున్నారు అని తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. హైదరాబాద్ మహా నగరంలోని ఆర్టిసి కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభలో సోమయ్య మాట్లాడుతూ ఇప్పటికైనా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉద్యమకారుల నినాదాన్ని ఎత్తుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిజంగా చెప్పాలంటే కేసీఆర్ ఉద్యమకారులను విస్మరించారని దీనికి కొంతమంది కెసిఆర్ పక్కన చేరి ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఖమ్మం జిల్లా నుంచి నాడు మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు లాంటి వాళ్ళు కూడా ఉద్యమకారులకు తీరని ద్రోహం చేశారని అన్నారు. అగ్గిపెట్టె హరీశ్ రావు కూడా ఉద్యమకారులకు అన్యాయం చేసినవాళ్లలో ఉన్నాడని బత్తుల ఆరోపించారు. అదే పంథాలో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కూడా నడుస్తున్నాడని కేవలం తెలంగాణ ఇచ్చిందనే కారణం చేతనే సోనియమ్మ పై ప్రేమతో కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించామని రేవంత్ రెడ్డి కేవలం వాగ్దానాలకే పరిమితమైతే ఇంటి దారి పట్టడం ఖాయం అని ఈ సందర్భంగా హెచ్చరించారు. కవిత మీద గౌరవంతో మద్దతు పలుకుతున్నామని ఉద్యమకారుల పక్షాన నిలబడి కోట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి కృష్ణ తునికిపాటి చారి కుక్క సత్యం షేక్ అబ్జల్ మియా కాలింగ్ గురవయ్య జంపాని అంజయ్య వడిత్యా రాజేష్ నాయక్ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు బొల్లికొండ పాపయ్య కలకోట అరుణ ఉల్లోజు వెంకన్న అశోక్ సింగ్ మేర నాగయ్య గుమ్మ సీతమ్మ కుర్రి ముత్తయ్య రామాంజనేయులు రామ్మూర్తి నాయక్ మంగి లాల్ నాయక్ కోసూరి రాములు లక్క పిచ్చయ్య లక్క పుల్లయ్య కుర్రీ వెంకయ్య కొత్త వెంకటరెడ్డి బిక్షమా చారి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణ:** హైదరాబాద్ మహా నగరంలోని ఆర్టిసి కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభలో ఖమ్మం ఉద్యమకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రత్యేక వాహనాల్లో సుమారు 50 మంది తెలంగాణ ఉద్యమకారులు తొలి మలి దశ ఉద్యమకారుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్ళారు. ఆర్టిసి కళ్యాణ మండపం సమీపంలో ఒకవైపు దేశవ్యాప్త సమ్మె జరుగుతున్నప్పటికీ అక్కడ ఉన్న పోలీస్ అధికారులతోపాటు సమ్మె చేస్తున్న కార్మికుల కళ్ళుకూడా ఒక్కసారిగా ఖమ్మం ఉద్యమకారులపై పడింది. దీనికి కారణం.వాళ్ళు ధరించిన వస్త్రధారణ అక్కడ ఉన్నవాళ్ళంతా చూపు తిప్పుకోకుండా చేసింది. ఉద్యమకారుల డిమాండ్లతో కూడిన ఫ్ల కార్డులు గాంధీ టోపీలతో తీసిన ర్యాలీ దీనికి కారణం. దీనికి రూపకల్పన చేసిన బత్తుల సోమయ్య ను ఉద్యమకారులతో పాటు నాయకులు అభినందించారు.




## అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ ల సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 12:- (ప్రభాత సూర్య) :** అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ఎఐటియుసి, సీఐటియుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లా కనకయ్య, జగన్, రాణి, సీఐటియు యూనియన్ ఉపాధ్యక్షులు ప్రమీల, స్వరాజ్యం, రాధాబాయి, అంజమ్మ, సైదాబీలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలను రద్దు చేయాలన్న ఆలోచన విరమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 26,000కనీస వేతనం చెల్లించాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం సమర్పించారు.

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం

మునుగోడు శివరామ ఆలయం

ఉత్సవాల పత్రికల ఆహ్వానం

ఈనెల 14 నుండి 16 వరకు ఉత్సవాలు

అర్చకులను సన్మానించిన ఎమ్మెల్యే






**మునుగోడు ఫిబ్రవరి 12 (ప్రభాత సూర్య) :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో ఈనెల 14 నుండి 16 వ తేదీ వరకు జరిగే మహా శివరాత్రి ఉత్సవాల సంబంధించిన పత్రికను శివరామ ఆలయములో ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి శాలువాతో సన్మానించి ఆహ్వానించారు...ఆలయ అభివృద్ధి గురించి చర్చించారు..ఆలయ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈనెల 14 నుండి జరిగే మహా శివరాత్రి ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారాలు అందుకున్న అర్చకులను ఎంఎల్ఏ సన్మానించారు..ఆలయ ప్రధాన కార్యదర్శి

యడవల్లి సురేష్ కుమార్,పాలకూరి నరసింహ గౌడ్,సింగం కృష్ణయ్య ,శ్రీరామోజు వెంకటేశ్వర్లు,జిట్టగోని కృష్ణ, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్,,బొంత లింగస్వామి, కట్కూరీ శంకర్,ఆరేళ్ల సైదులు,అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ గారి,తిరందాసు ప్రవీణ్,శివ మాలాదారులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన గుర్ల తిరుమలేష్....

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్ జన్మదిన సందర్భంగా నంది నగర్ లో మాజీ మంత్రి కే టి ఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ కి మీలాంటి యువకులు దే ప్రధాన పాత్ర ఉంటుందని రానున్న రోజుల్లో మంచి మంచి అవకాశాలు మీలాంటి యువకులకే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాలా హరీష్ రావు,మల్లారెడ్డి. సంగారెడ్డి శ్రీనివాస్ గౌడ్, యాదగిరి,సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్, బాబు మల్లేష్,శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి జన్మ దిన వేడుకలు.....

**ఆలేరు, ఫిబ్రవరి 12( ప్రభాత సూర్య):** టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు బిర్లా శంకర్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, మాజీ యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు చింతకింది మురళి, బీజన బాలమణి భాస్కర్, చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి, అంగడి ఆంజనేయులు, జూకంటి సంపత్, పాము అనిత, మల్లెల సరిత శ్రీకాంత్, వానరాసి మరియమ్మ మార్కు, మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు . అనంతరం ఘనంగా శాలువాలతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

## జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**ఆలేరు ఫిబ్రవరి 12 ప్రభాత సూర్య :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు పొందారు. కాంగ్రెస్ పార్టీకి, ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఉపేందర్ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఇంకా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలుపుతూ అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## కన్నెర్ర చేసినా కార్మిక లోకం: సామెల్ కార్తీక్




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత దేశం నరేంద్ర మోడీ పాలనలో ఆర్థికంగా పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోనుంది. పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన పలు కీలక బిల్లులను చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. అగ్రరాజ్యం అమెరికాతో ట్రేడ్ ఒప్పందాలు చేసుకున్న విధానం పలు అనుమానాలకు తావిస్తుంది. గతం కర్షకుల ఆగ్రహానికి గురైన బీజేపీ ఇప్పుడు కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుష్కర కాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని, ఒకప్పుడు ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మాజీ ప్రధాని తెలంగాణ ఠీవి పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడిందని అన్నారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం పారిశ్రామిక రంగం అభివృద్ధికి బాటలు వేసి, ఎనిమిది గంట పని కి చట్టబద్ధత కల్పించి కార్మికుల హక్కులను కాపాడింది. నేటి అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్టైల్ రంగం, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం కావడం తథ్యమని జోస్యం చెప్పారు. అబ్కి బార్ చార్ సావ్ అన్నవాళ్ళని 200 సవ్ కి పరిమితం చేశామని గుర్తు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న ప్రజా పాలన రానున్న రోజుల్లో దేశంలో ప్రజలందరికీ అందించడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని అన్నారు. అందుకోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని. బీజేపీ ప్రభుత్వం అనుకరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులకు అండగా నిలిచి వారి అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నామని సామల్ కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సీ , సిపిఐ ,సిపిఎం , ఐ ఎన్ టి యూ సీ, లేబర్ సెల్, మరియు కర్షక సంఘాలు పాల్గొని ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

## సామ పారిజాత జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 12(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం శేరిగూడం గ్రామానికి చెందిన సామా పవన్రెడ్డి ధర్మపత్ని సామా పారిజాత జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన అంతటి సుగుణమ్మ ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకుని ఒంటరిగా ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అంతటి మాణిక్యం కి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రసమళ్ళ ముత్యాలు, సుంకరి శంకర్, రాపర్తి బిక్షం, దూసరి వెంకటేష్, విడం సాయి కిషోర్, పెద్దగోని రాజు, విడం సాయి కిషోర్, బద్దం శ్రీరామ్, బైకని నందు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు

## అబ్దుల్లాపూర్ మెట్ మండల తహాశీల్దార్ సుదర్శన్ రెడ్డి

## ఆక్రమణలను కూల్చి వేసిన రెవెన్యూ అధికారులు

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని అబ్దుల్లాపూర్ మెట్ మండల తహాశీల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు.ఆదిబట్ల సర్కిల్ 15 పరిధిలో ని మునగనూర్ సర్వే నెం 44 ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాన్ని సర్కిల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో కబ్జాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాల షెడ్డు ప్రారంభం



**అమీన్‌పూర్ ఫిబ్రవరి 12 ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన సత్యనారాయణ స్వామి వ్రతాల షెడ్డును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈవో శశిధర్, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఇతర ఆలయ ధర్మకర్తలు మరియు అర్చక స్వాములతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఈ షెడ్డును భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో శశిధర్ మరియు చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు (కథలు) చెప్పుకోవడానికి సరైన వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎండ, వానల నుండి రక్షణ కల్పిస్తూ ప్రత్యేకంగా ఈ షెడ్డును నిర్మించినట్లు వారు పేర్కొన్నారు.భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత: గతంలో ఉన్న ఇబ్బందులను తొలగించి, ప్రశాంతమైన వాతావరణంలో వ్రతాలు చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక వసతి: భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి, సత్యనారాయణ స్వామి వ్రతాల కోసం ఇకపై ఈ ప్రత్యేక షెడ్డును వినియోగించుకోవచ్చు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్త మండలి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఆలయ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు,వ్యతిరేక విధానాలపై మండిపడ్డ కార్మిక లోకం

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి12:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి పై కార్మికులు భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు అడివయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విబిజి రాంజీ బిల్లుతోపాటు, విద్యుత్ సవరన చట్టం, విత్తన సవరణ చట్టం రద్దు చేయాలని 12 కేంద్ర కార్మిక సంఘాలు, 500 సంయుక్త కిసాన్ మోర్చా సంఘాలు దేశవ్యాప్త సమ్మె కొనసాగిస్తున్నాయని అడివయ్యా అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి ప్రభుత్వంగాన్ని కొంతమంది పెట్టుబడుదారులకు కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కొడ్స్ ను తీసుకువచ్చి గతంలో ప్రాణాలు త్యాగాలు చేసి సాధించుకున్న 24 లేబర్ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. అలాగే ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజి రాంజీ నూతన ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ ప్రాంత ప్రజల పొట్ట కొడుతుందని ఆయన అన్నారు. అలాగే విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసే నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి భవిష్యత్తులో విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయాలనే మొండి సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే నూతన విత్తన చట్టాన్ని కూడా పార్లమెంట్లో ఆమోదింప చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నట్లు దీని రైతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు నర్సాపూర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న సమ్మెలో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికులకు, కర్షకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.



# ఖానామెట్‌లో హైడ్రా కూల్చివేతలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** హైడ్రా కూల్చివేతలతో మాదాపూర్ లో ఖానామెట్లో సర్వే నెంబర్ 55 లో ఉద్రిక్తత నెలకొంది. ఈ సర్వే నెంబర్ లో 11 ఎకరాల్లోని అర్ధనారీశ్వర స్వామి ఆలయం కొనసాగిస్తున్న షాపులను గురువారం హైడ్రా అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో తాము అధికార పార్టీలో ఉన్నప్పటికి ఖాళీ చేసేందుకు కాస్త సమయం అడిగినా అధికారులు వినకుండా కోర్టు నుండి స్టేటస్ కో ఉన్నప్పటికి ముందస్తుగా ఎటువంటి నోటీసులను ఇవ్వకుండానే కూల్చివేతలు చేశారని స్థానికులు హైడ్రా తీరును ఖండిస్తు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా వ్యాపార సముదాయాలను నిర్వహించడంతో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానిక గుడి పూజారులు, ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ యాదవ్ తో పాటు స్థానిక వ్యాపారులు అడ్డుకున్నారు. ఖానామెట్ లో ని మొండికుంట ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 55లో ఉన్న 11 ఎకరాల ప్రభుత్వ భూమిపై ఆక్రమణలను తొలగించడంతో సుమారు రూ.2200 కోట్ల ప్రభుత్వ ఆస్తిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. ఇందులో పదుల సంఖ్యలో అక్రమంగా వెలిసిన షెడ్లను, షాపులను అధికారులు తొలగించారు. ఇందులో ఐరన్ షెడ్లు, ఎరన్ స్టీల్ దుకాణాలు వంటి వాటిని కూల్చివేశారు. షాపుల ద్వారా నెలకు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. చెరువు ఎఫ్టిఎల్ పరిధిలోని ఆలయాన్ని హద్దుగా చూపించి ఆక్రమణలు చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 55 గల ప్రభుత్వ భూమిపై జనవరి 31న రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఎన్ఆర్ఎస్సి శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఆక్రమణలను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో కబ్జా చేసిన వారికి ముందస్తుగానే సమాచారం అందించి గడువు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ స్థానికులతో హైడ్రాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. 1961లో 92 కింద పట్టా కొనుగోలు చేశాం 1981లో మా తాత సందయ్య పేరుతో 9జి కింద పట్టా కొనుగోలు చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ అన్నారు. 2010లో నా పేరు పైన మ్యుటేషన్ చేసినప్పటికి ఇప్పుడు హైడ్రా వాళ్ళు వచ్చి ప్రభుత్వ భూమి అంటు వచ్చి ఏండ్ల నుండి బ్రతుకుదెరువు సాగిస్తున్న మాపై పోలీసుల బందోబస్తుతో దౌర్జన్యానికి దిగారు. కొన్ని రోజుల క్రితం తులసీ రాం అనే వ్యక్తి వెనకాల ఉన్న చెరువుకు దారి కావాలని ఫిర్యాదు చేశాడు. దీంతో కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో తెచ్చుకోవడం జరిగింది. ఆ నాడే చెరువు విస్తీర్ణం 8 ఎకరాల్లో ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. హైడ్రా అధికారులు ఇప్పుడు ప్రభుత్వ భూమి అంటు మాపై దైర్జన్యానికి పాల్పడి మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేయడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి స్టేటస్ కో కొనసాగుతు వచ్చిందని, 2020లో కాంగ్రెస్ పార్టీ తరుపున కార్పొరేటర్ పోటీ చేశానని, పార్టీ కొరకు ఎంతో కష్ట పడి పనిచేశానని, నేను చేసిన



సేవలను పార్టీ గుర్తించకుండా ప్రభుత్వం నాకు ఇస్తున్న బహుమానం ఇదేనా అని ఎద్దేవ చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు పిసిసి ప్రెసిడెంట్ అందరికి ఫోన్ చేశానని, అయిన కాని ఎవరు స్పందించకపోవడం తీవ్ర బాధని మిగిల్చిందని చెప్పారు. ఒక సామాన్య కార్యకర్త పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించాడు. మేము కబ్జా చేసిన భూమి కాదని, మా తాత 1961లో 9జీ పట్టా కింద కొన్న భూమి అని అన్నారు. దీనికి సంబంధించిన అన్ని పన్నులు కట్టిన రశీదులు, పట్టా కాగితాలు తమ దగ్గర ఉన్నట్లు తెలిపారు. ఇవన్నీ హైడ్రా అధికారులకు చూపించేందుకు వెళ్లే వారు ఏ మాత్రం పట్టించుకోకుండానే దైర్జన్యానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కన్నెర్ర.. భారీ ర్యాలీ

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై కార్మిక గర్జన!






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 12:** ప్రజల కష్టార్జితమైన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా మోడీ ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది.పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. సామాన్య ప్రజలను విస్మరించి, కేవలం సంపన్నుల ప్రయోజనాల కోసమే కేంద్రం నిర్ణయాలు తీసుకుంటోంది.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికి కార్మికులంతా ఏకం కావాలి చట్టబద్ధంగా లభించాల్సిన సౌకర్యాలు అందనప్పుడు, శాంతియుత నిరసనలు మరియు సమ్మెలు కార్మికుల ఆయుధాలు. కార్మికుడి కడుపు ఆకలి, హక్కుల పోరాటంలో పాల్గొనని బీఎంఎస్ కార్మిక వ్యతిరేకే హైర్ అండ్ ఫైర్' అంటే"శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించడమే" రేపు పొద్దున మన ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని స్థితిలో కార్మికుడు నిరంతరం భయం భయంగా గడపాల్సి వస్తుంది.రోజుకు 178 రూపాయలు చాలంటే కార్మికుడు ఎట్లా గౌరవ ప్రదంగా జీవిస్తాడు? జీనా హై తో మర్నా సీఖో.. కదమ్ కదమ్ పర్ లడ్నా సీఖో" అంటూ మాట్లాడటంతో హోరెత్తిన సభ ఉద్యోగం పోతుందనో, వేతనం తగ్గుతుందనో భయపడితే యజమాన్యాలు మరింత అణిచివేస్తాయి. మరణానికైనా సిద్ధపడితే పోరాటం విజయవంతం కాంగ్రెస్ అధికారంలో ఉంది...కార్మికులు సమ్మెలో ఉంటే ఇక్కడికి ఎందుకు రాలేదు రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది – గిట్టుబాటు ధర రైతు హక్కు!అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టబెట్టేలా విధానాలు రూపొందిస్తున్నారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతోనైనా మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి.

# కార్మిక రంగానికి ఉరితాళ్లుగా నూతన చట్టాలు

## ఉద్యోగ భద్రత లేని నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాల్సిందే.

## పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం దారుణం

## పటాన్చెరులో దేశవ్యాప్త సమ్మె ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు ఫిబ్రవరి 12 ప్రభాత సూర్య:** కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లుగా మారబోతున్నాయని.. వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని ఐలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణిచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ.. పరిశ్రమలలో యూనియన్లు



లేకుండా చేసి.. పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలం గా నూతన లేబర్ కోడ్లు రూపొందించిందని దుయ్యబట్టారు. వీటిని అమలు చేసేందుకు 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే. దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధమవుతారని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు, కార్మిక నాయకులు నర్రా బిక్షపతి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, ఆయా పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా సాగిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



## కృషి పట్టుదలతో ఏదైనా సాధ్యమే

### హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ వార్షికోత్సవ వేడుకలు

**అనంతపురం, ఫిబ్రవరి 12(ప్రభాత సూర్య):** శింగనమల మండలంలోని లోలూరు గ్రామ సమీపంలో, హర్ష టయోటా ఎదుట ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయుల తో కళకళలాడింది. పండుగ వాతావర ణంలో కార్యక్ర మం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కౌలుట్లయ్య, టూ టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్పై విజయ్ కుమార్, పాఠశాల సీఈఓ ప్రతాప్ రెడ్డి, జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**శ్రద్ధతో చదివితేనే విజయం : డీఎస్పీ శ్రీనివాసరావు**

విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులవుతారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని పేర్కొన్నారు.

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : సీఐ కౌలుట్లయ్య**



చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య - సీఈఓ ప్రతాప్ రెడ్డి**

తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యమైన అధ్యాపక బృందం, సౌకర్యవంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.

**పది ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించాలి**

పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ



భావనతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : ఏజీఎం శంకర్ నారాయణ**

క్రమశిక్షణకు నిదర్శనమే హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. విద్యను సవాల్‌గా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి**

యాన్యువల్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు, హిందీ పాటలకు నృత్యాలు, ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

# శివరాత్రికి ప్రత్యేక బస్సులు




(మొదటి పేజీ తరువాయి)

హిందువులకు అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో మహా శివరాత్రి ఒకటి. పరమశివుడిని ఆరాధించడానికి ఈరోజు ప్రత్యేకమైనది. శివరాత్రి రోజు శివాలయాలు "ఓం నమః శివాయ" అనే నామస్మరణతో మార్మోగుతాయి. కాగా, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలకు స్పెషల్ బస్సులను నడిపేందుకు సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 శైవక్షేత్రాలకు మొత్తం 2,243 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ స్పెషల్ బస్సులు ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మూడురోజుల పాటు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రం నుంచి అత్యధికంగా శ్రీశైలం క్షేత్రానికి 781 బస్సులను కేటాయించారు. వేములవాడకు 416, కీసరగుట్టకు 326 బస్సులు, ఏడుపాయలకు 249 బస్సులు, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడపనుంది. వీరిటితోపాటు కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప ఆలయాలకు మరో 273 బస్సులను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ పాయింట్ల నుంచి బస్సులు బయలుదేరతాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

**స్పెషల్ బస్సుల్లో అదనపు చార్జీలు..**

శివరాత్రి స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలను వసూళ్లు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50శాతం ఎక్కువగా వసూలు చేయనున్నారు. రెగ్యులర్ సర్వీసుల్లో మాత్రం పాత ఛార్జీలే ఉంటాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే, శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ తీసుకొని ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

# ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేస్తున్నాం

## ప్రతి ఓటు కీలకమే.. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి

### కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం





**పటాన్చెరు ఫిబ్రవరి 12 ప్రభాత సూర్య:** మండలం లోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్, హరీష్ రావుల నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురవేసి.. కెసిఆర్ కి గిఫ్టుగా అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో.. నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు లో కౌన్సిలర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలో గా హాల్ లోకి వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని.. ఏదైనా సందేహం అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్టానం సూచనలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని.. అధిష్టాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధిలోని సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ యాదవ్, సపాన దేవ్, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. కుమార్ గౌడ్. వెంకటేష్, అంజయ్య యాదవ్, దేవానందం, తుమ్మల పాండురంగ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, నరసింహ గౌడ్, పృథ్వీరాజ్, లియకత్, హమీద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంది హిల్స్ లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

## పలు సమస్యలు గుర్తింపు... ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

వనపర్తి: వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డిగురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ 30 వ వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నడక సాగించారు.నంది హిల్స్ పార్కులో నిర్మిస్తున్న సామూహిక భవన నిర్మాణ పనులను పరిశీలించారు .టిఎంఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలోని రోడ్ల వెంట నడక సాగించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.కరెంటు స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటు, మురికి కాలువలను నిర్మాణం లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.వనపర్తి లో రాజకీయాలకి అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

## కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు

### ప్రజలు సహకరించాలని టౌన్ ఏసీపీ వెంకటస్వామి విజ్ఞప్తి

కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు మరియు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. దారి మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు: జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది. కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు: నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు తెలంగాణ చౌక్, రామ్ నగర్, పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్, అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు. ఏసీపీ విజ్ఞప్తి: ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. ఎమర్జెన్సీ వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలు పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
సినిమా
శుక్రవారం
13-2-2026

**తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం.**

ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును,



# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్శకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరైన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

**ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు.**



# ఎన్నికలంటేే...డబ్బునోళ్ల దందా !

ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు ఛైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు ఛైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో ఛైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

**మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట.**



# మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...

ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట.క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు.క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు.ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు.అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా..కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.